క్లుప్తంగా

టీడీపీకి గట్టిగా బుద్ధి చెప్పండి



ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఫయాజ్ బాషా

తాడిపత్రి: ప్రజలను మోసం చేసేందుకు మాయ మాటలతో వస్తున్న టీడీపీ నాయకులకు ఎన్నికల్లో ఓటర్లు గట్టిగా బుద్ధి చెప్పాలని యువ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు హీరాపురం ఫయాజ్ బాషా కోరారు. పట్టణంలోని ఒకటో వార్డులో వారు సోమవారం ఉదయం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వార్డులోని ముస్లింలు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం వారు ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్‌సీపీని గెలపించాలని కోరారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 98 శాతం హామీలు అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. ముస్లింలంతా వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని రెండోసారి గెలిపించాలని మైనార్టీ నాయకుడు హీరాపురం ఫయాజ్ బాషా వార్డులోని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి ఓటు వేయండి



కాశేపల్లిలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

పెద్దవడుగూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కాశేపల్లిలో వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితే మరింత సంక్షేమ పాలన అందిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు చల్లా రామకృష్ణారెడ్డి, రామాంజులరెడ్డి, మాజీ సర్పంచ్ దొరస్వామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ముత్యాలరెడ్డి, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సీబీ మంజునాథ్‌రెడ్డి

పామిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకుడు కబడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 18, 20 వార్డుల్లో ఆ వార్డుల ఇన్‌చార్జులు లాలెప్ప, రామ్మోహన్‌రెడ్డి సారథ్యంలో వారు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బోయ రామచంద్ర, గోపాల్, మనోజ్‌కుమార్, ఎంసీ నాగరాజు, ప్రసాద్, రమేష్, సునీల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, అబ్దుల్‌రజాక్, గౌస్, హుశేన్, రమణ, రంగనాయకులు, పెద్ద వెంకటరాముడు, రామాంజి, శింగరప్ప, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ విశాలాక్షి

గుత్తి రూరల్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి సూచించారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు నెలలలో అన్ని శాఖలలో జరిగిన ప్రగతి, ప్రతిపాదనలను ఆయా శాఖల అధికారులు వివరించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని పరిష్కరించాలని సర్పంచ్‌లు కోరారు కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ, ఎంపీటీసీలు చిన్న వీరన్నగౌడ్, లాలెప్ప, సుమలత, శంకరమ్మ, కార్యదర్శులు ధనలక్ష్మి, ప్రవీణ్, ఏపీఓ మద్దిలేటి, పీఆర్ ఏఈ మల్లేషునాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు

తాడిపత్రిరూరల్: రోజు రోజుకూ టీడీపీ నుంచి వైసీపీలోకి వస్తున్న వలసలను జేసీ ప్రభాకర్‌రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిపాలెంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. జేసీ కుటుంబానికి ఓటు అడిగే హక్కులేదన్నారు. 40 ఏళ్ల కాలంలో ప్రజలను బెదిరించి, భయపెట్టి అధికారం చెలాయించారన్నారు. ప్రతి ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలుస్తున్నారన్నారు. ఓటమి భయంతో నాయకులకు పెద్ద ఎత్తున డబ్బు ఆశ చూసి గాలం వేస్తూ గట్టెక్కేవారన్నారు. 2019 ఎన్నికల్లో వారి ఆటలు సాగక ఓటమి పాలయ్యారన్నారు. ఆ ఓటమితో 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తూ టీడీపీలో బలవంతంగా చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నా ప్రయోజనం కనిపించడం లేదన్నారు. దొంగ ఓట్లను ప్రోత్సహించిన జేసీ పవన్‌కుమార్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. మొదటి నుంచి యువతను జేసీ పవన్‌కుమార్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తూ వారిని పలు రకాలుగా ఆశలు చూపి ప్రలోభాలకు గురిచేస్తూ అవసరం తీరిన తరువాత కనిపించడనానరు. ఆయన మాటలను నమ్మి అనేక రకాలుగా యువకులు మోసపోతూ కేసుల పేరుతో విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. జేసీ కుటుంబ ఊబిలో యువకులు చిక్కుకోవద్దని ఎమ్మెల్యే హితవు పలికారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

ప్రభుత్వాస్పత్రి పాలెంలో జరిగిన ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. టీడీపీ హయాంలో ప్రజల సంక్షేమం అటకెక్కిందన్నారు. సంక్షేమం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని విమర్శలు చేసిన కూటమి నాయకులు అదే సంక్షేమం కంటే ఎక్కువ ఇస్తామని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జిలాన్‌బాషా, నాయకులు నరసింహారెడ్డి, శ్రీరాములు, రాబట్, లక్ష్మీరంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. పెద్దవడుగూరు మండలం భీమునిపల్లికి చెందిన క్రిష్ణప్ప, జయరాముడు, రామసూరి, రామచంద్ర, పెద్దయ్యతో పాటు పలు కుటుంబాలు ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. వీరికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జగనన్న విద్యా సంస్కరణల వల్లే 'పది'లో అత్యుత్తమ మార్కులు

తాడిపత్రిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల వల్ల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులను సాధించారని ఎమ్మెల్యే పెద్దారెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడిపత్రి నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడుతూ అత్యుత్తమ ప్రతిభను సాధించడం హర్షణీయమన్నారు. విద్య కోసం ముఖ్యమంత్రి వేలకోట్ల రూపాయలను ఖర్చు చేశారన్నారు. ఆర్థిక పరిస్థితి కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కారాదని అమ్మఒడి, విద్యా కానుక పథకాలను అమలు చేశారన్నారు. ఎన్నికల అనంతరం పాఠశాలలు తెరిచిన తరువాత ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు, అత్యధిక ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల్లోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

24న పెద్దారెడ్డి నామినేషన్

తాడిపత్రిరూరల్: తాడిపత్రి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఈ నెల 24న నామినేషన్ దాఖలు చేయనున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. స్థానిక కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు నామినేషన్ వేయడానికి ఎమ్మెల్యే బయలుదేరుతారన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతనిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని పార్టీ వర్గాలు కోరాయి.

టీడీపీ ప్రచారంలో విద్యుత్ శాఖ ఉద్యోగి



పప్పూరు మహబూబ్‌బాషాకు కండువా కప్పిన గుమ్మనూరు శ్రీనివాసులు

గుంతకల్లు: టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు మద్దతుగా ఓ విద్యుత్ శాఖ ఉద్యోగి ప్రచారం నిర్వహిస్తున్నాడు. పట్టణంలోని భాగ్యనగర్‌కు చెందిన పప్పూరు మహబూబ్‌బాషా విడపనకల్లు మండలం పోల్ టూ పోల్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. అతను రోజూ విధులకు వెళ్లి రిజస్టర్ బుక్‌లో సంతకం చేసి ప్రచారానికి హాజరవుతున్నాడు. ఆయన స్థానంలో మరొకరు పని చేస్తున్నట్లు తెలిసింది.

ఘనంగా చెన్నమ్మ తిరునాల



సుడిబండిని లాగుతున్న దృశ్యం

పెద్దవడుగూరు: మండలంలోని రావులుడికి గ్రామంలో ఐదు రోజులుగా జరుగుతున్న చెన్నమ్మ తిరునాల సోమవారం పొంగుపాలు కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సుడిబండి ని ఎద్దులతో లాగించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

చరిత్రలో నిలిచిపోయేలా జగన్ పాలన

- ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: పేద ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా పరిపాలన అందించారని శింగనమల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని ఓబులాపురం, దండువారిపల్లి, ఏడావులపర్తి, దయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఓబులాపురం గ్రామంలో ఉదయం 7.30 గంటలకు ఆయన ప్రచారం ప్రారంభించారు. గ్రామాల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి రావడంతో గ్రామస్తులు వైఎస్సార్ సీపీ నాయకులు భారీగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలతో చరిత్రలో నిలిచిపోయే పాలన అదించారన్నారు. జగనన్న చేపట్టిన పథకాల వల్లే రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టబోతున్నామన్నారు. కులమతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా జగనన్న పథకాలు అందాయన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు హయాంలో ప్రజలకు గుర్తుండిపోయే ఒక్క పథకమైనా ప్రవేశ పెట్టారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ పార్టీపై బురద జల్లడం సరికాదన్నారు. చంద్రబాబు ఎంత మందితో పొత్తులు పెట్టుకుని వచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2019 ఎన్నికల ఫలితాలు మళ్లీ రిపీట్ అవుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే వైఎస్ జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, సాకే నారాయణస్వామి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, మహానందరెడ్డి, వెంకటరామిరెడ్డి, శివ, రవి, శేఖర్‌రెడ్డి, శ్రీరాములు, పెద్దిరెడ్డి, శివారెడ్డి, సాకే లక్ష్మి నారాయణ, కాటమయ్య, రంగనాథ్, గంగరాజు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

నేడు 'మన ఊరికి మన వీరా'

గార్లదిన్నె: మండలంలో మన ఊరికి మన వీరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 7.30కు జంబులదిన్నె నుంచి ప్రచారం ప్రారంభమై, జంబులదిన్నెకొట్టాల, తలగాచిపల్లి, గార్లదిన్నెలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 80 మంది చేరిక

గుంతకల్లుటౌన్: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు ఉడదాల హనుమేష్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన టీడీపీ మద్దతుదారులైన పలువురు బిల్డర్లు, భవన నిర్మాణ సంఘం నాయకులు, కార్మికులు 80 మంది వైఎస్సార్‌సీపీలోకి చేరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో బిల్డర్ మేస్త్రీ శివ, మేస్త్రీ వడ్డే రామాంజినేయులు, బసప్ప, నారాయణస్వామి, తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే వైవీఆర్ వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, కౌన్సిలర్ లింగన్న, మాజీ కౌన్సిలర్ రంగన్న తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే కోరారు.



ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన బిల్డర్లు, కార్మికులు

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించండి

గుత్తి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆ పార్టీ పట్టణ కన్వీనర్ పీరా, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి కోరారు. గుత్తి ఆర్‌ఎస్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాజాఖాన్, వరదరాజులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బేడల వెంకటరాముడు, కౌన్సిలర్ సుబ్బయ్య, మధుసూదన్ రెడ్డి, జీఎం బాషా, మైనార్టీ జిల్లా నాయకులు జీఎం బాషా, గద్దల మస్తాన్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో 8 నామినేషన్లు

తాడిపత్రి: తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసే వారి నుంచి 8 నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా కేతిరెడ్డి రమాదేవి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తరపున అహమ్మద్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ తరపున గుజ్జల నాగిరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ తరపున గండికోట నాగసుబ్బరాయుడు, ఇండిపెండెంటలు బింగి ప్రసాద్, రామినేని రామ మోహన్, ఆకుల నాగరాజు, పరిమి సోమశేఖర్ నాయుడు నామినేషన్లను ఆర్‌ఓ రాంభూపాల్‌రెడ్డికి సమర్పించారు.



తాడిపత్రిలో ఆర్‌ఓకు నామినేషన్ ఫారం సమర్పిస్తున్న కేతిరెడ్డి రమాదేవి

ఐదు నామినేషన్లు దాఖలు

గుంతకల్లు: గుంతకల్లు నియోజకవర్గ అసెంబ్లీకి వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే వైవీఆర్ భార్య సతీమణి యల్లారెడ్డి గారి శారదమ్మ నామినేషన్‌ను న్యాయవాది అశ్వర్థనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రవిరెడ్డి, ఉడదాల హనుమేష్ ఆర్వో శ్రీనివాసులురెడ్డికి అందజేశారు. అలాగే కాంగ్రెస్ తరపున దౌల్తాపురం ప్రభాకర్, టీడీపీ తరుపున గుమ్మనూరు జయరామ్, బీఎస్పీ తరపున షేక్ అబ్దుల్ మాలక్, స్వతంత్ర అభ్యర్థిగా బోయగడ్డ అరుణ నామినేషన్ దాఖలు చేశారు.



గుంతకల్లులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

శింగనమల: శింగనమల అసెంబ్లీ స్థానానికి సోమవారం నలుగురు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్వో వెన్నల శీను తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు సోదరుడు మన్నెపాకుల చిన్న పెద్దన్న ఒకసెట్, స్వతంత్ర అభ్యర్థులుగా ముచ్చుకోట ఆనంద్ కుమార్, రామాంజనేయులు, మన్నెపాకుల మాధవ నామినేషన్ వేశారన్నారు.

వలంటీర్ల రాజీనామా

గార్లదిన్నె/గుత్తిరూరల్/పుట్లూరు: గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు సచివాలయంలో 22 మంది, యర్రగుంట సచివాలయంలో 12 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. సోమవారం వారు రాజీనామా పత్రాలు ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మికి అందజేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవడంతోపాటు శింగనమల ఎమ్మెల్యేగా వీరాంజనేయులు విజయానికి కృషి చేస్తామన్నారు. అలాగే గుత్తి మండలంలోని పి.ఎర్రగుడి సచివాలయ పరిధిలోని బ్రాహ్మణపల్లి, పూలకుంట, ఈశ్వరపల్లికి చెందిన ఐదు గురు వలంటీర్లు రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. అంతకు ముందు వలంటీర్లు గుత్తి ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షిని కలసి మద్దతు తెలిపారు. వలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి, ఎంపీగా శంకర్‌నారాయణను భారీ మెజారిటీతో గెలిపించేందుకు రాజీనామా చేశామన్నారు. పుట్లూరు మండలంలోని కడవకల్లు, ఎల్లుట్లకు చెందిన 15 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవడానికి రాజీనామా చేశామన్నారు. అనంతరం రాజీనామా పత్రాలను ఎంపీడీఓ దస్తగిరికి అందజేశారు.

సంక్షిప్త సమాచారం

కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించండి

యాడికి: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మరోసారి గెలిపించాలని తూట్రాళ్లపల్లె సర్పంచు సంజీవరాయుడు కోరారు. సోమవారం మండలంలోని తూట్రాళ్లపల్లెలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, కేశవ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, సుబ్బయ్య, చిన్న రంగన్న దేవేంద్ర, కేశన్న తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

పుట్లూరు: మండలంలోని కడవకల్లు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చాలవేముల శంకర్‌రెడ్డిని సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ హేమాద్రి తెలిపారు. అతడి నుంచి 27 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

తిమ్మంపేటలో వన భోజనాలు

గార్లదిన్నె: మండలంలోని తిమ్మంపేటలో సోమవారం వన భోజన కార్యక్రమం నిర్వ హించారు. శ్రీరామనవమి పండుగ పురస్కరించుకుని ఏటా గ్రామంలో వన భోజనాలు నిర్వహించడం అనవాయితీ. గ్రామస్తులు ఉదయాన్నే సామగ్రి అంతా గంపలో వేసుకుని సమీపంలోని పొలాల్లోకి వెళ్లి, అక్కడే భోజనాలు చేసుకుని సాయంత్రం ఇళ్లకు చేరారు.

పామిడిలో చైన్‌స్నాచింగ్

పామిడి: స్థానిక గుత్తిరోడ్డులోని టీవీఎస్ షోరామ్ పక్కన విరోజమ్మ చిల్లర అంగడి నిర్వహిస్తోంది. సోమవారం రాత్రి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె అంగడి వద్దకు పల్సర్ ఎన్ఎస్ 200 మోటారు సైకిల్‌పై వచ్చి సిగరెటు కావాలని అడిగారు. సిగరెట్ ఇస్తుండగా ఆమె మెడలోని 3 తులాల బంగారు చైను లాక్కొని బైక్‌లో గుత్తి వైపు వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మండలంలోని పీ కొత్తపల్లి గ్రామం వద్ద పేకాట శిబిరంపై దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి, రూ.80,190 స్వాధీనం చేసుకున్నామని సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

పట్టు చీరల స్వాధీనం

తాడిపత్రి అర్బన్: ఎలాంటి బిల్లులు లేకుండా కారులో తరలిస్తున్న 96 పట్టు చీరలను అర్బన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో సీఐ మురళీకృష్ణ అనంతపురం వైపు నుంచి పట్టణంలోని వస్తున్న కారును తనిఖీ చేయగా జమ్మలమడుగులోని అయ్యగారి వీధికి చెందిన వెంకట శివయ్య, వంకం శరత్‌కుమార్ పట్టుచీరలు తరలిస్తూ పట్టుబడ్డారు. బిల్లులు చూపకపోవడంతో 96 పట్టు చీరలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు. పట్టుబడిన చీరల విలువ సుమారు రూ.14 వేలు ఉంటుందన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



చేతన ప్రియ (587), పామిడి | ఐ.కావ్య (585), శింగనమల | కుశ్వంత్ (581), నార్పల | దివ్యశ్రీ (579), యల్లనూరు | సాయికీర్తన (579), పుట్లూరు | సుష్మిత (579), బీకేఎస్



విజయశ్రీ (578), నార్పల | సుదీక్షరెడ్డి(577), శింగనమల | పల్లె కీర్తనారెడ్డి (576), నార్పల | అరుణ(576) గార్లదిన్నె | టి.అభిరామ్ (574) గుంతకల్లు | నవ్యకీర్తన (571), పుట్లూరు

గుంతకల్లుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులు సాధించి ప్రశంసలందుకుంటున్నారు. గుంతకల్లు పట్టణం, మండలంలోని 18 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1,143 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 791 మంది ఉత్తీర్ణులయ్యారు.

గుంతకల్లు రూరల్: మండలంలో 394 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా 273 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

గుంతకల్లు: స్థానిక రైల్వే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 87 శాతం ఉత్తర్ణీత సాధించినట్లు ప్రిన్సిపాల్ మధుసూదర్‌రావు తెలిపారు. మొత్తం 98 మంది విద్యార్థులు ఉండగా 85 మంది ఉత్తీర్ణత సాధించారు.

గుత్తి: గుత్తి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 86 మంది పరీక్షలు రాయగా 83 మంది పాసయ్యారు. ఏపీ రెసిడెన్షియల్(బాలికల) గురుకుల పాఠశాలలో 87 మంది పరీక్షలు రాయగా అంతా పాసయ్యారు. గుత్తి బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 192 మంది పరీక్షలు రాయగా 156 మంది పాసయ్యారు. గుత్తి ఆర్ ఎస్ బాలికల జెడ్పీ పాఠశాలలో 34 మంది పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణులయ్యారు. కోట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 139 మంది పరీక్షలు రాయగా 81 మంది పాసయ్యారు.

యల్లనూరు: మండలంలోని వెన్నపూస పల్లి హైస్కూల్ 83 శాతం, ఏపీ మోడల్ స్కూల్ 85 శాతం, కూచివారిపల్లి 78 శాతం, తిమ్మంపల్లి 68 శాతం, యల్లనూరు కేజీబీవీ 61 శాతం, యల్లనూరు హైస్కూల్‌లో 50 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

బుక్కరాయసముద్రం: మండలంలో 494 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 354 మంది విద్యార్థులు పాసయ్యారు.

గార్లదిన్నె: మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలం లో 348 మంది విద్యార్థులు పాసయ్యారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 244 మంది ఉత్తీర్ణత సాధించారు.

పెద్దపప్పూరు: మండలవ్యాప్తంగా 305 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 223 మంది ఉత్తీర్ణత సాధించారు.

పెద్దవడుగూరు: మండలంలో 478 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 404 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

గుత్తి రూరల్: మండల వ్యాప్తంగా 26 పాఠశాలల్లో 1,410 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 1,158 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

పామిడి: మండలంలోని మోడల్‌స్కూల్‌లో 94 మంది విద్యార్థులకు 92 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 39 మందికి గాను 33 మంది పాసయ్యారు. ఖాదర్‌పేట జడ్పీహెచ్ఎస్‌లో 45 మందికి గాను 35 మంది ఉత్తీర్ణత సాధించారు.

యాడికి: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 768 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 629 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణంలో మోడల్ స్కూల్ లో 10 వతర గతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో 78 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు.

నార్పల: మండలంలో పదవ తరగతి ఫలితాల్లో 80 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 625 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 502 మంది ఉత్తీర్ణులయ్యారు.

శింగనమల: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని ఎంజేపీ పాఠశాలలో 30 మంది విద్యార్థినులకు గాను 30 మంది ఉత్తీర్ణత సాధించారు.